# 9

# క్రీస్తు శ్రమలలో పాలివారగుట

# (1 పేతురు 4:12-19)

ఫిలిప్పియన్స్ నందు ఒక మతానికి చెందిన ప్రజలు ఒక ఆసక్తికరమైన ఆచారాన్ని కలిగియున్నారు, బహుశ అట్టిది, మనం వార్తా పత్రికలలో చదివేవుంటాము. ఈస్టర్ సమయంలో ప్రతి సంవత్సరము వారిలో కొంతమంది తమ వీపులపై సిలువను కట్టుకుంటారు. యితరులు వారిని వెంబడిస్తూ గుంపుగా వెళ్ళుదురు. ఒక ప్రత్యేక ప్రాంతానికి చేరుకున్నాక, ఆ సిలువను ధరించిన వ్యక్తిని సిలువకు మేకులతో వ్రేలాడ దీసి, వారిని సూక్ష్మంగా గాలిలోనికి లేవనెత్తుదురు. దీనిని చేసే మనుష్యులు చాలా స్పష్టంగా మనఃపూర్వకముగా చేస్తున్నారు, కానీ "క్రీస్తు శ్రమలలో పాలుపంచుకొను" అను వాక్యభాగము దీనికంటే చాలా వ్యత్యాసమైనదని నేను నమ్ముచున్నాను. ప్రభువు జీవించి బోధించినట్టు వారును జీవించి బోధించుదురు గనుక 4:13లోని క్రైస్తవులు శ్రమలలో పాలుపొందినట్టే, క్రైస్తవులు ఆయన శ్రమలలో పాలుపొందుదురు.

### శ్రమలవలన ఆశ్చర్యపడకుడి (4:12-15)

పేతురు యొక్క పత్రిక చదువువారికి శ్రమలనుగూర్చి పేతురు సూచించిన నాలుగు స్పష్టమైన వాక్యభాగాలలో (1:6, 7; 3:13-17; 4:12-19; 5:9, 10) 4:12-19లో గల వివరణ చాలా పరిస్ఫూటమైనది. 12వ వచనములోని విషయములోనూ, రీతిలోనూ హఠాత్తుగా కలిగిన మార్పునకు కలిగిన కారణమును ఎంత దూరంగా ఊహిచారంటే, పేతురు 4:11 వరకు తన పత్రిక రాసి పక్కన పెట్టాడని అటు తరువాత హింసలు విజృంభించాయి అన్న వార్త అందుకున్నాక దానిని పూర్తి చేయుటకు వచ్చాడని చెప్పారు. ఇది నిజమైనా కాక పోయినా 11వ వచనములో దేవుని మహిమపరచు విధానం 11 మరియు 12 వచనాల మధ్యగల అంతరాన్ని ఈ విషయం బలపరస్తుంది.

పద్ధతులు మరియు విధానాలు మార్పుచెందును, కానీ ఎక్కడైతే ప్రజలు యేసు భోదించినట్లు మరియు జీవించినట్లు భోదించడానికి, మరియు జీవించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తారో, శ్రమలు వెంబడిస్తాయి. 2 తిమోతి 3:12లో పౌలు చాలా స్పష్టంగా: "క్రీస్తుయేసు నందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించువారందరు హింసపొందుదురు." "నేను భూమి మీద సమాధానము కలుగజేయ వచ్చితినని మీరు తలంచుచున్నారా? కాదు భేదమునే కలుగజేయవచ్చితినని మీతో చెప్పుచున్నాను" (లూకా 12:51) అని సమాధానానికి రాజైన క్రీస్తు చెప్పటం ఎంత విరుద్ధముగా ఉందికదూ. యేసును క్రీస్తని ఒప్పుకొన్నందుకు శ్రమపడు ప్రతి క్రైస్తవునికి మూలాధారముగా పనిచేయు కొన్ని అభ్యాస సిద్ధమైన సలహాలను పేతురు తన పత్రిక చదువరులకు యిచ్చాడు.

**పరీక్షలు ఆశించదగినవి**

ఎందుకు క్రైస్తవులు పీడింపబడటానికి లేదా చిన్నబుచ్చబడాలి అనుటకు స్పష్టమైన కారణములేదు. మొదటి శతాబ్దపు చిన్న ఆసియా ప్రపంచమందు, స్త్రీ పురుషులు క్రీస్తును మంచి విశ్వాసమందు ఒప్పుకొనిరి. ఆయనను దేవుని కుమారునిగా విశ్వసించిరి; వారి విశ్వాసమందు వారిని బలపరిచే మరియు ప్రోత్సహించే ప్రజలను కనుగొనిరి. స్వనాశనము నుండి, సమస్త దుర్వ్యాపారము నుండి తప్పించుకొనుటకు, కుటుంబములను మంచిగా నిర్మించుటకును, కష్టపడుట ద్వారా నిజాయితీ గల జీవితమును సంపాదించుకొనుటకు, వారు అందరిని సహోదరులుగా ఆదరించతలచిరి. హింసను కోరదగిన కారణం వారి వద్ద ఏదీ లేదు. యిది ఎందుకు జరుగుచున్నదో వారు అర్థంచేసుకొనలేకపోయిరి. పేతురు దీనిపై వాస్తవమైన వివరణను అందించలేదు. అతను చాలా సులువుగా ఇది "అనివార్యమైన వాస్తవము" అని నొక్కి చెప్పెను (4:12).

ఎందుకు రోమా చక్రవర్తి ప్రారంభ శతాబ్దములలో క్రైస్తవులు హింసించబడిరి? గడిచిన వందసంవత్సరాలు ఆపైగా, జ్ఞానులు ఈ ప్రశ్నకు సమాధానము వెతుకు ప్రయత్నములో ప్రాచీన గ్రంథాలను క్రోడికరిస్తూ అనేక పుస్తకములు వ్రాసిరి. వారు పాక్షికంగానే ఫలించిరి. కొందరు క్రైస్తవులను వ్యతిరేకించిరి, ఎందుకంటే వారు మనుష్యులను మార్చుటకు ప్రయత్నించిరి. 3వ శతాబ్దపు రచయిత అయిన ఆరిజెన్ అను పేరుగలవాడు సెలుసుస్ (రోమా తత్వవేత)కు సమాధానము చెప్పుటకు ఒక రచనను వ్రాసెను. యితడు క్రైస్తవుల బద్ధశత్రువు. ఆరిజెన్ యొక్క రచన మిగిలియుంది, కానీ మనకు ఆరెజెన్ ఉదహరించిన పెద్ద వాక్యములనుండి సెలుసూస్ స్వీకరించి వ్రాసినదే తెలుసు, క్రైస్తవులను "ఉన్నిపనివారుగా, చెప్పులుకుట్టువారుగా, ఇస్త్రీపనివారుగా మరియు చాలా నిరక్షరాసలు అనాగరికులునుగా వర్ణించాడు." వారికి జీవించే మార్గము తెలుసునని ప్రేరేపించు ప్రయత్నంలో, "రహస్యముగా పిల్లలను మరియు బుద్ధిలేని స్త్రీలను" తమ చేతిలో చిక్కించుకొనుటకు ప్రయత్నించిరని ఆరెజెన్ అన్నాడు. వారు వారి కుటుంబ జీవితములను భంగపరచుచున్నారని మరియు వారి అమాయక పిల్లలను బోధకు లోబడునట్లు ప్రేరేపించిరని, వారి లోకజ్ఞానము తెలియని వారి భార్యలను క్రీస్తును అనుసరించునట్లు చేయుచున్నారని యితరులు కూడా ఏ సందేహము లేకుండా, క్రైస్తవులను విమర్శించుటకు మరియు పీడించుటకు సెలుసూస్‌తో కలిసారు.

అవిశ్వాసులు కూడ క్రైస్తవులను అసహ్యించుకొనుటకు కారణాలు ఉండి ఉండవచ్చు, కానీ ఒక ఖచ్చితమైన మరియు ముఖ్యమైన కారణం వారు మంచివారైయుండుట నైతిక నీతి మరియు స్వచ్ఛతగల జీవితాలతో పోల్చినప్పుడు అబద్ధమాడు, దొంగిలిడు, లేదా సాటివారిని నిందించు వారి పాపములు మరి ఎక్కువ క్షమించరానివిగా కనిపించును. క్రైస్తవులు ప్రతికాలమందు అవిధేయుల యొక్క ఆగ్రహమునకు గల ముఖ్యమైన కారణాన్ని యోహాను ప్రస్తావించాడు: "మనము కయీను వంటివారమై యుండరాదు. వాడు దుష్టుని సంబంధియై తన సహోదరుని చంపెను; వాడతనిని ఎందుకు చంపెను? తన క్రియలు చెడ్డవియు తన సహోదరుని క్రియలు నీతిగలవియునై యుండెను గనుకనే గదా? సహోదరులారా, లోకము మిమ్మును ద్వేషించన యెడల ఆశ్చర్యపడకుడి" (1 యోహాను 3:12, 13). క్రైస్తవులు క్రీస్తు జీవించిన విధానమునకు ప్రాతినిధ్యము వహించినప్పుడు కలిగిన అగ్ని పరీక్షలకు దిగ్భ్రాంతిని చెందవద్దు.

**ఆయన శ్రమలలో పాలుపొందుట సంతోషానికి కారణము**

పేతురుకు, క్రైస్తవులు శ్రమపడుటకు గల కారణం వాటి ఫలితమంత ముఖ్యమైనది కాదు. వారు హింసింపబడి మరియు అలసినప్పుడు క్రీస్తు శ్రమలలో పాలుపొందు అవకాశం కల్పించబడెను (4:13). అదే ఆనందమునకు కారణం. ఈ లోకములో క్రీస్తుతో కూడా శ్రమపడుట ఆయన మహిమ బయలుపడుటకు సన్నాహము చేయుట. తరువాత, మహిమ బయలుపరచబడినప్పుడు, ప్రస్తుత ఆనందము వర్ణశక్యముకాని మహానందముగా రూపాంతరము చెందును.

క్రైస్తవులు తమ శ్రమలద్వారా దేవుని కుమారుని యొక్క జీవితముతో మరియు పరిచర్యలో ఏకం కలిగిరి అనే ఆలోచన వాక్యములో వేరొకచోట కూడా కనిపించును. "ఇప్పుడు మీ కొరకు నేను అనుభవించుచున్న శ్రమలయందు సంతోషించుచూ, సంఘము అను ఆయన శరీరము కొరకు క్రీస్తుపడిన పాట్లలో కొదువైన వాటియందు నావంతు నా శరీరమందు సంపూర్ణము చేయుచున్నాను" (కొలొస్సయులకు 1:24). బహుశ దేవునికి విధేయత గల జీవితము ఏవిధంగానైతే క్రీస్తుకు శ్రమలను తెచ్చిపెట్టినదో అదే జీవితము ఆయన శిష్యులకు కూడా శ్రమలను తీసుకొనివచ్చును. క్రీస్తునందు చేయవలసిన పనియున్నది. ఎప్పుడైతే దేవుని ప్రజలు సువార్తను ప్రకటించి, దైవభక్తితో జీవించుదురో, ఒక విధంగా వారు క్రీస్తు జరిగించిన పనిని సంపూర్ణము చేయుచున్నారు. అదే విధంగా దాని కొరకు వారు శ్రమపడినప్పుడు వారు ఆయన శ్రమలను సంపూర్ణము చేయుచున్నారు. దేవుని కుమారుని యొక్క పనిలో మరియు శ్రమలలో పాలివారగుట ఆనందమునకు కారణము.

**మహిమాస్వరూపియైన ఆత్మ మరియు దేవుని ఆత్మ మీ మీద నిలుచును**

క్రొత్త నిబంధన గ్రంథము మత్తయి 5:1–12లో గల దీవెనకరమైన మాటలు కాక వేరే వాటిని కూడ కలిగియుంది. కొండపైన సందేశములో, "నా నిమిత్తము జనులు మిమ్ములను నిందించి, హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు" అని క్రీస్తు చెప్పెను (11 వచనం). పేతురు ప్రభువు చెప్పినది జ్ఞాపకము చేసుకొని ఈ మాటలను ఉదహరించెను. ఏ విధముగానైనా సరే, 4:14లో తర్జుమా చేయబడిన "నిందించబడిన" మరియు "దీవించబడిన" పదాలు మత్తయిలోని పదాలతో సర్వసమానమవుట ఆసక్తికరమైన విషయం.

క్రైస్తవులు అన్యాయముగా శ్రమనొందినప్పుడు "మహిమా స్వరూపియైన ఆత్మ అనగా దేవుని ఆత్మ మీ మీద నిలుచుచున్నాడు" అని పేతురు చెప్పాడు (4:14). ఏది ఏమైనప్పటికి గ్రీకు మహిమను వక్కాణించుచున్నది. అపొస్తలులు ఈ విధంగా చెప్పుచుండవచ్చును. "దేవుని మహిమ యొక్క విశిష్టత మరియు దేవుని ఆత్మ యొక్క ప్రత్యక్షత మీపై ఉండునుగాక" పాత నిబంధనలో "ప్రభువు యొక్క మహిమ" అను వాక్యభాగము దేవునియొక్క పరిశుద్ధ ప్రత్యక్షత యొక్క విశిష్టతను సూచించెను. నిర్గమకాండము 24:15, 16 ఈ విధంగా ఉదహరించవచ్చును, "మోషే కొండ మీదికి ఎక్కినప్పుడు ఆ మేఘము కొండను కమ్మెను. *యెహోవా మహిమ* సీనాయి కొండ మీద నిలిచెను మేఘము ఆరు దినములు దాని కమ్ముకొనెను." తరువాత యూదుల రచనలో "షెకినా" అను పదమును దేవుని యొక్క మహిమ ప్రత్యక్షతను పిలుచుటకు ఉపయోగించిరి. బహుశ పేతురు ఆత్మీయ కోణంలో, క్రైస్తవులు

ఆయన నామము కొరకు అణుచబడినప్పుడు లేదా నిందించబడినప్పుడు ప్రకాశించెడి మహిమ వీరిని చుట్టుముడుతున్నదని చెప్పుచుండవచ్చును.

**ఘనహీనతకు కాక, ఘనమైన దాని కొరకు శ్రమపడుడి**

పరిశుద్ధ జీవితమునకై పిలుపు అనునది 1 పేతురులో పునరావృతము అవుతున్నట్టుంది. యిది దాదాపు శ్రమలు మరియు క్రీస్తురాకడ చర్చనీయాంశాలవలె, ఈ పుస్తకము యొక్క పద్ధతికి మూలాధారము వంటిది. అపొస్తలుల కార్యములు 1:14ff. వచనాలలో పరిశుద్ధ జీవితానికై అపొస్తలుడు అభ్యర్థన చేసాడు. 2:12లోని ఆలోచనా విధానం 4:15 దానితో సరిసమానమైనది. 2:20లో దాసులకును 3:1, 2లో మరియు భార్యలకును వారి పరిశుద్ధ నడవడికకును ఒక ప్రత్యేకమైన ఆదేశం వారికి సూచించబడింది. ఈ ఆలోచన మరల 3:8–17 నందు ఆధిపత్యము కలిగియుంది.

"మీలో ఎవడును నరహంతకుడుగా గాని, దొంగగా గాని, దుర్మార్గుడుగా గాని, ..." అని 4:15లో పేతురు చెప్పెను. యింకా ఆయన చాలా సామాన్యమైన పదాలలో పరులజోలికి పోవువానిగా బాధ అనుభవింపతగదు అని చేర్చెను. ఈ అన్నిపదాలు కూడ చాలా చక్కగా సూటిగా ఉన్నాయి, కానీ ఈ పట్టిలో నాలుగవది గమనించదగినంత కష్టమైనది. NASBలో "తొందర కలుగజేయుటకు జోక్యం పుచ్చుకొనువాడు" అని ఉంది. "పరులజోలికి పోవువాడు" అని తర్జుమా చేయుటద్వారా KJVలో ఏర్పరచబడిన సాంప్రదాయపు ఆలోచనయైనను "యితరుల విషయాలలో తలదూర్చువాడు" అను దానిని అనుసరించినది. ఈ తర్జుమా వెనుక దాగివున్నా గ్రీకు పదము యిక్కడ సంభవించుటకు ముందు క్రొత్త నిబంధన యందుగాని లేదా మతరహిత రచనలలోగాని ఉపయోగించబడలేదు. పేతురు దీనిని సృష్టించెను అని కొందరు సూచించుదురు. సూచించబడిన అర్థములలో "హాని–చేయువాడు" (RSV), "మంత్రగాడు," దొంగిలిన వస్తువులను దాచువాడు, దురాశగల వ్యక్తి, కలహములు చేసేవాడు, మొదలగునవి ఉన్నవి. వాస్తవానికి మంచి గ్రీకు భాష విద్యార్థులకు కూడ ఈ పదము యొక్క అర్థమేమిటో ఖచ్చితంగా తెలియదు.

**ఆయన నామమును ధరించుటకు సిగ్గుపడకుడి (4:16–18)**

ఒక దేవుని బిడ్డ చెడుచేసెడివాడుగా శ్రమనొందుట సిగ్గుకరమైనది, కానీ క్రైస్తవునిగా శ్రమపడుట దేవుని మహిమ కలుగజేసెడి అవకాశం అని పేతురు చెప్పెను (4:16). క్రొత్త నిబంధనలో "క్రైస్తవుడు" అనుమాట కేవలం మూడుసార్లు సంభవించెను. పేతురు దీనిని ఒకసారి వాడగా లూకా రెండుసార్లు ఉపయోగించెను (అపొస్తలుల కార్యములు 11:26; 26:28). "క్రైస్తవుడు" అనునది మొట్టమొదట అవిశ్వాసులచే వాడబడిన వెక్కిరించు మాటగా మరియు అపహాస్యము చేయు మాటగా ఉండుటకు పూర్తిగా సాధ్యమైనది, కానీ ప్రజలు వారి శత్రువుల యొక్క గుణవాచకమును తీసుకొని ప్రత్యేకముగా ధరించటం అనునది చాలా తరచూ జరుగుతుంది. ఎప్పుడైతే ఒక వ్యక్తి తనను తక్కువగా చేయతలచిన మాటను స్వీకరిస్తాడో అటువంటప్పుడు ఆ వ్యక్తిని ఎగతాళి చేయటం కష్టం. ఎవరైతే యేసును క్రీస్తుగా విశ్వసించారో, మరియు ఆయనను అంగీకరించుటకు ఇష్టపడిరో వారికి క్రైస్తవుడు అనునది తప్పమరే యితర వర్ణించు మాట సరిపడదు.

ప్రారంభకాలములో మార్పునొందినవారు క్రైస్తవుడు అను పేరును చాలా సంతోషముతో స్వీకరించిరి. కానీ ఎందుకు దేవుడు వారిని శ్రమనొందుటకు అనుమతించాడని అర్థంచేసుకొనుటలో కష్టపడిరి. న్యాయము తన సంచులు సర్దుకొని ప్రపంచము నుండి నిష్క్రమించినట్లుగా కనిపించియుండవచ్చు. కొన్నిసార్లు ఆ విధంగా మనకూ కనిపించవచ్చు. అమాయకులు శ్రమనొందుదురు, మరియు మంచివారు ధనము, బలము, పలుకుబడి కలవారిచే నలుపబడిరి. "లోకములో న్యాయములేదు" అను ఫిర్యాదు యోబు నుండి కీర్తనలు, కీర్తనల నుండి యిర్మీయా వరకు ప్రతిధ్వనిస్తునే ఉంది. (యోబు 24:1; కీర్తనలు 10; యిర్మీయా 12:1, 2 చూడు.) చిన్న ఆసియాలోని క్రైస్తవులు తమను పీడించువారికి వ్యతిరేకంగా ఎందుకు దేవుడు తీర్పును అమలుపరచరని ఆశ్చర్యపడుటలో ఏ సందేహములేదు. దేవుడు తీర్పుతీర్చును అనేది పేతురు సమాధానము. అది ఆయన సమయంలో, ఆయన మార్గంలో జరుగును, అయితే ఆయన తన సంకల్పము చొప్పున ఆయనే న్యాయాధిపతిగా ఉండెను, మరియు ఆయనే న్యాయాధిపతిగా యిక ముందుకు ఉండును (4:17).

అంతే వింతగా కనిపించినప్పటికి, పేతురు పత్రిక చదువుచున్న వారి శ్రమలనుబట్టి, దేవుని తీర్పు అవిధేయుల మీదికి వచ్చును అను సాక్ష్యమును పేతురు చూసెను. దేవుని తీర్పు యిప్పటికే మొదలైయుంది అది దేవుని ఇంటివద్దనే మొదలగును. హబక్కూకూ కాలములో వలె, దేవుడు ఆయన ప్రజలను శిక్షించుటకు మరియు గద్దించుటకు తనను ప్రభువుగా సొంతము చేసుకున్న ప్రజలకంటే దుష్టులను ఉపయోగించుచున్నాడు. ఏ విధంగానైతే హబక్కూకూ, దేవుడు తగిన సమయంలో కల్దీయులకు తీర్పుతీర్చును అని తగిన విధంగా స్పష్టంచేసెనో, అట్లే పేతురు కూడా వ్యతిరేకించువారిని దేవుడు తీర్పుతీర్చునని తన పత్రిక చదువువారికి వాగ్దానం చేసెను. పేతురుకును ఆయన పత్రిక చదువువారికి అన్నింటి అంతము సమీపమైయున్నదని మరల మనకు జ్ఞాపకం చేయబడింది (4:7). దానితో పాటు, సువర్ణము అగ్నిచే పరీక్షించబడునట్టుగా, దేవుడు ఆయన ప్రజలను శిక్షించి, మలుస్తూ, సిద్ధపరచుటలో ఆయన బలమైన హస్తము చేయుటను రుజువుగా వారు కన్నులార చూచిరి (1:6, 7). ఆయన తీర్పు మొదలైంది. ఒకవేళ అది క్రైస్తవులతోనే ఆరంభమైతే, దేవుని సువార్త అంగీకరించని వారి అంతం ఏ విధముగా ఉంటుందని పేతురు అలంకారప్రాయంగా అడిగెను? ఈలాంటి నమ్మకముతో కూడిన నిరీక్షణ వారిని ఓదార్చి మరియు పోరాటమును కొనసాగించుటకు మరియు ప్రపంచము నుండి రూపాంతరము చెందుటకు కావలసిన బలమును యిచ్చింది. ఎవరైతే అంత్యకాలములో జీవిస్తున్నామనే జ్ఞానం కలిగియుంటారో, వారు జీవితమునకు సంబంధించిన ప్రతి నిర్ణయమును ప్రత్యేక దృష్టితో చేయవలెను.

నా వాదన సరియైతే, ప్రభువు యొక్క రాకడకై ఎదురుచూచుట గూర్చి – లేదా అట్టి ఆపేక్షలేనప్పటికి, విషయం ఏ విధముగానున్నను, ప్రభువు యొక్క సంఘము కొంత ఆత్మాన్వేషణ చేయవలసి ఉంది. నిజాయితీ గల క్రైస్తవులు ఈ సమకాలీన ప్రపంచములో వ్యతిరేకతను ఎదుర్కొందురు అని సమ్మతించుదాము. కానీ, పేతురు పత్రికను మొదటి సారిగా చదువుచున్నవారు ఏదైతే అనుభవించారో దానితో పోలిస్తే మనలో అనేకులను చుట్టియున్న శ్రమలు తేలికైనవి. బహుశ ఎందుకంటే, ఆధునిక ప్రపంచము మొదటి శతాబ్దము కంటే ఎక్కువ దయ మరియు సహనము కలది అది వీలుకావచ్చు, కానీ దానికంటే మరి ఎక్కువగా బహుశ ప్రపంచము ఆధునిక సంఘమును అంతగా వ్యతిరేకించదు, మరియు హింసించదు,

ఎందుకంటే సంఘము తన పనిని గూర్చిన అత్యావశ్యకత విషయమై తక్కువ భావన కలిగియుంది.

పేతురు సామెతలు 11:31ను ఎత్తిచూపిన 4:18, "నీతిమంతుడు రక్షించబడుట దుర్లభమైతే భక్తిహీనుడును పాపియు ఎక్కడ నిలుతురు?" అనునవి నీతిమంతుడు రక్షింపబడుట దుర్లభమనుటను గూర్చి గాని లేదా పాపి మరియు అవిధేయుల యొక్క తీర్పు భావన గూర్చి గాని చాలా కొద్దిగా మాత్రమే చెప్పుచున్నవి. సంఘము నూతనపరచబడాలి అంటే, అది మనము ప్రభువు రాకడకొరకు మొదటి క్రైస్తవులవలే ఆతురత మరియు ఆకాంక్ష కలిగియున్నప్పుడు మాత్రమే సాధ్యం. "అన్నింటికి అంతము సమీపమైయున్నది." "ఆమెన్. రమ్ము, ప్రభువైన యేసు."

**నమ్మకమైన సృష్టికర్తకు మిమ్ములను మీరు అప్పగించుకొనుటకు భయపడకుడి (4:19)**

తరువాత పేతురు, వారు క్రైస్తవులు అయినందుకు వారి జీవితాలపై ఆధిపత్యము కలిగియున్న శ్రమలను తన పత్రిక చదువు వారు ఏ విధంగా సంభాళించాలో అను ప్రాథమిక సూత్రమునకు వచ్చెను. యిది రెండు విశిష్టమైన ఆదేశాలను కలిగియుంది.

**నమ్మకమైన సృష్టికర్తకు మిమ్ములను మీరు అప్పగించుకొనుడి**

పేతురు "తమ ఆత్మలను నమ్మకమైన సృష్టికర్తకు అప్పగించుకొనుమని" చెప్పెను (4:19). ఏదైనా ఎవరికైనా "అప్పగించుకొను" అనగా దానికై అప్పగించుటయై యుంది. "అప్పగించు" అని తర్జుమా చేయబడిన అదే గ్రీకు పదము 2 తిమోతి 2:2 నందు పౌలుచే ఉపయోగించబడింది. "నీవు అనేక సాక్ష్యుల యెదుట నా వలన వినిన సంగతులను యితరులకు భోదించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము."

మనము పెద్దవారమైనప్పుడు, మనలను మనము యితరులకు అప్పగించుకొనుటలో మనలో అనేకులకు అనేక చేదు అనుభవాలు ఉంటాయి. కొన్నిసార్లు మోసగింపబడ తాం. ఎవరికైనా లేదా దేనికైనా మనలను మనము అప్పగించుకోవటం చాలా చాలా కష్టంగా మారుతుంది. మనము యితరుల మీద తక్కువగా ఆధారపడి మనకు మనం ఎక్కువ స్వయం-సమృద్ధిగా మారుతాము అని అనుకుంటాము, మంచిది. కానీ చివరి వ్యాఖ్యానములో సమస్యతలెత్తును మనము స్వయం-సమృద్ధి కలవారము కాము. "సర్వశరీరులు గడ్డిని పోలినవారు, వారి అందమంతయు గడ్డిపువ్వువలె ఉన్నది" (యెషయా 40:6). పేతురు 1:24లో ఈ వాక్యభాగాన్ని ఎత్తిచూపెను. శ్రమలను గూర్చిన ప్రశ్నలకు యోబు సమాధానం చెప్పినదానికంటే పేతురు తన పత్రిక చదువువారికి శ్రమలను గూర్చి కలిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు. అయితే, మనలను మనము ఆయనకు మాత్రమే అప్పగించుకొనవలనని ఆయన ఎరుగును. నమ్మకమైన సృష్టికర్తకు తమ్మును తాము అప్పగించుకొనుమని పేతురు క్రైస్తవులను అర్థించినప్పుడు, ఆయన అత్యంత అవశ్యమైన యోబు ముగింపును వారికి యిచ్చెను. "నీవు సమస్త క్రియలను చేయగలవనియు, నీవు ఉద్దేశించినది, ఏదియు నిష్ఫలము కానేరదనియు నేనిప్పుడు తెలిసికొంటిని" (యోబు 42:2).

**మంచిచేయుటను కొనసాగించుడి**

NASB తర్జుమా చివరి వాక్యభాగము అయిన 4:19ఎ ను NIV కంటే కొంచెము

వ్యత్యాసముగా తర్జుమాచేసింది. NASB తర్జుమా, "మంచి చేయుటలో మీరు మీ ఆత్మలను నమ్మకమైన సృష్టికర్తకు అప్పగించుకొనవలెను" అని చదువుతుండగా, NIV "మిమ్ములను మీరు నమ్మకమైన సృష్టికర్తకు అప్పగించుకొని మరియు మంచిచేయుట కొనసాగించుడి" అని కలిగియుంది. ఆలోచనయేమిటంటే, ఒకడు మంచిచేయుట ద్వారా తన్నుతాను దేవునికి అప్పగించుకొనుట. ఈ రెండు క్రియలును ఏకకాలంమందు జరుగునవి. NIVనందు రెండునూ ప్రత్యేకమైన విషయములు: ఒకటి నమ్మకమైన సృష్టికర్తకు అప్పగించుకొనుట అధనంగా, ఒకడు మంచి క్రియలను కొనసాగించును. ఒకరు దేవునికి అప్పగించుకొనుట అనునది కేవలము భావనయే కాదు. ఒకరు మేలైనది చేయుట ద్వారా తనను తాను దేవునికి అప్పగించుకొనుట నేర్చుకొందురు. గంభీరమైన ఆలోచనలు ఎప్పుడు నా మనస్సున నాటబడలేదు. తరచూ మనము మన స్నేహితుల సహవాసములో గుండ్రంగా కూర్చొని బైబిల్ తెరిచినప్పుడు దేవుని ప్రేమించడం అనునది విస్మయము పుట్టించునది. అయినను ప్రపంచములోనికి నెట్టివేయబడినప్పుడు ఎంత రాక్షసంగా ఉంటాము.

అయినను, తాల్ముడు అను యూదా రచనలలో గొప్ప ఒప్పందము మనలో అనేకులకు స్వల్పమైనదిగా కనిపించును. యిది ఏ గొప్ప అంతరదృష్టి కలిగియుండదు. ఒకానొక సమయంలో ఒక శిష్యుడు ఒక గొప్ప ప్రశ్నతో రబ్బీని సమీపించెను, "నేను ప్రభువును ప్రేమించుట ఎట్లు నేర్చుకొందును?" తెలివిగల రబ్బీ ఈ విధంగా సమాధానము చెప్పెను, "నీవు అనుకొనిన విధంగా ప్రభువును ప్రేమిస్తే నీవు ఏంచేస్తావో ఊహించుకొనుము. అది చేయుము, అప్పుడు నీవు ప్రభువును ప్రేమించినవాడవు." ఆయన పత్రిక చదువువారికి పేతురు హెచ్చరికలు వ్యత్యాసమైనవి కావు. ఆయన "మిమ్ములను మీరు దేవుని అప్పగించుకొనుడని" చెప్పెను. ఎలా మనము దేవునికి అప్పగించుకొనగలము? లోబడి పనిచేయుటవలన మనలను మనము ఆయనకు అప్పగించుకొందుము. మన క్రియలు మన ప్రవృత్తిని లేదా వైఖరిని విశదపరచును. అట్లే మన వైఖరి మన క్రియలను విశదపరచును.

**ముగింపు**

"అగ్నివంటి పరీక్షలు" మొదటి పేతురు విషయ భాగములో చాలా సంబంధము కలిగియున్నది. 4:12-19లో చాలా శక్తితో మనముందుంచబడినవి, అట్టివి ఈ పత్రికలో మరెక్కడా గమనించలేదు. ఈ పత్రికలో అనేక ప్రాంతాలలో చెప్పినట్లే పేతురు ఈ క్రైస్తవులకు శ్రమలకు రెండు విధాలుగా స్పందించాలని ఈ క్రైస్తవులకు చెప్పెను: (1) పరిశుద్ధమైన జీవితమును జీవించుటకు సమర్పించుకొనవలెను. (2) దేవుని రాకను అపేక్షించుడి. పత్రిక యొక్క మిగిలిన భాగము కంటే ఈ వాక్యముల యొక్క విషయభాగము వ్యత్యాసమైనదని కాదు, కానీ సందేశము యిక్కడ చాలా అత్యవసరమైనది. వారెదుర్కొంటున్న శ్రమలు పేతురును వారికి తీర్పును గూర్చి జ్ఞాపకం చేయులాగున చేసియున్నవి, వారు ఆది నుండి చూడగలిగేటటువంటి తీర్పు. పేతురు చిన్నదానినుండి మొదలుకొని పెద్దదాని వరకు ఈ ప్రశ్నను తర్కించెను మరియు నీతిమంతుడు రక్షింపబడుట దుర్లభమైతే భక్తిహీనుడును పాపియు ఎక్కడ నిలుతురు?

ఈ విషయ భాగము నేటి క్రీస్తు సంఘమునకు గొప్ప సందేశమును కలిగియుంది. సందేశమేమనగా మనము అంత్యకాలమున జీవించుచున్నాము. ప్రభువు త్వరగా

వచ్చుచున్నాడు. మనము ఆయనతో కూడ యిప్పుడు శ్రమనొందితే దీవించబడినవారము దాని బట్టి మనము ఆయన మహిమ బయలుపరచబడినప్పుడు మిక్కిలి ఆనందము కలిగియుందము.